# BOARD OF SECONDARY EDUCATION (AP)
## SUMMATIVE ASSESSMENT – II
## TENTH CLASS SOCIAL STUDIES MODEL PAPER
## PAPER - II (TELUGU VERSION)

| సమయం: 2 గం.45 ని. | పార్టు – A & B | గరిష్ఠ మార్కులు: 40 |
|---|---|---|

సూచన: ప్రశ్నపత్రం (A & B) చదువుకోవడానికి 15 నిమిషాలు, జవాబులు రాయడానికి 2.30 గంటలు కేటాయించారు.

| సమయం: 2 గంటలు | పార్టు – A | గరిష్ఠ మార్కులు: 30 |
|---|---|---|

### సెక్షన్ – I

సూచనలు: i) అన్ని ప్రశ్నలకు 1 – 2 వాక్యాల్లో సమాధానాలు రాయండి.

ii) అతిస్వల్ప సమాధాన తరహా ప్రశ్నలు.

iii) ప్రతి ప్రశ్నకు ఒక మార్కు. $4 \times 1 = 4$

1. రాజ్యాంగానికి ప్రధాన మార్పు ఎప్పుడు చేశారు? ఆ మార్పులో ఏ పదాలు చేర్చారు?
2. ఎన్టీఆర్ రాజకీయాల్లో విజయం సాధించడానికి ఏ అంశాలు తోడ్పడ్డాయి?
3. 1967 ఎన్నికల తర్వాత రాజకీయ వ్యవస్థలో వచ్చిన రెండు మార్పులను రాయండి.
4. సుభాష్ చంద్రబోస్‌లో మీకు నచ్చిన గుణాలు ఏమిటి?

### సెక్షన్ – II

సూచనలు: i) అన్ని ప్రశ్నలకు 4 – 5 వాక్యాల్లో సమాధానాలు రాయండి.

ii) స్వల్ప సమాధాన తరహా ప్రశ్నలు.

iii) ప్రతి ప్రశ్నకు రెండు మార్కులు. $5 \times 2 = 10$

5. నైజీరియాతో పోలిస్తే భారతదేశం, వియత్నం దేశాలు స్వాతంత్ర్యం కోసం చాలా కష్టపడ్డాయి. కారణాలు రాయండి.
6. భారతదేశ పటం గీసి, అందులో బంగాళాఖాతాన్ని గుర్తించండి.
7. తీవ్ర ఆర్థిక మాంద్యానికి గురికాకుండా ఉండటానికి రష్యా అనుసరించిన సంస్కరణలు, పద్ధతులు ఏవిధంగా ఉపయోగపడ్డాయో ప్రశంసిస్తూ రాయండి.

కింది పట్టికను పరిశీలించి 8, 9 ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వండి.

| కాలపట్టిక | |
|---|---|
| అత్యవసర పరిస్థితి ముగింపు, మొరార్జీ దేశాయి, చరణ్‌సింగ్‌ల కింద జనతా పార్టీ ప్రభుత్వాల ఏర్పాటు | 1977 |
| ఇందిరాగాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు | 1980 |
| టీడీపీ ఏర్పాటు | 1982 |
| ఆపరేషన్ 'బ్లూ స్టార్' ఇందిరా గాంధీ హత్య | 1984 |
| పంజాబ్‌పై హెచ్.ఎస్. లాంగోవాల్‌తో, అసోంపై ఎ.ఎ.ఎస్.యుతో రాజీవ్‌గాంధీ ఒప్పందాలు | 1985 |
| మిజో నేషనల్ ఫ్రంట్‌తో ఒప్పందం | 1986 |
| శ్రీలంకతో ఒప్పందం | 1987 |
| వి.పి.సింగ్, చంద్రశేఖర్‌లతో జనతాదళ్ ప్రభుత్వాల ఏర్పాటు | 1989 |

**8.** **a)** మొదటిసారిగా జాతీయస్థాయిలో కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు ఓడిపోయింది? ఎందుకు?

**b)** మూడు సంవత్సరాలలోపే జనతాపార్టీ పడిపోయి, 1980లో కాంగ్రెస్ తిరిగి అధికారంలోకి వచ్చింది. కారణాలు రాయండి.

**9.** **a)** రాజీవ్‌గాంధీ ఏ రాష్ట్రాలతో శాంతి ప్రక్రియలు మొదలు పెట్టారు?

**b)** 'ఆపరేషన్ బ్లూ స్టార్' అంటే ఏమిటి?

## సెక్షన్ – III

**సూచనలు: i) కిందివాటిలో నాలుగు ప్రశ్నలకు 8 – 10 వాక్యాల్లో సమాధానాలు రాయండి.**

**ii) దీర్ఘ సమాధాన తరహా ప్రశ్నలు.**

**iii) ఈ ప్రశ్నలకు అంతర్గత వెసులుబాటు (Internal Choice) ఉంటుంది.**

**iv) ప్రతి ప్రశ్నకు నాలుగు మార్కులు.** **$4 \times 4 = 16$**

**10.** భారతదేశంలోని వివిధ సంస్థానాలను విలీనం చేసే ప్రక్రియ ఒక సవాలుగా పరిణమించింది. వివరించండి.

(లేదా)

ప్ర: స్వాతంత్ర్యం వచ్చిన సంవత్సరాల్లో సామాజిక, ఆర్థిక మార్పు తీసుకురావడానికి ఏ చర్యలు చేపట్టారు?

**11.** కింది పేరాను చదివి సమాధానం రాయండి.

'బ్రిటిష్ వారిలాగానే ఫ్రెంచి వలస పాలకులు కూడా వలసపాలిత ప్రజలు అనాగరికులని తమ పాలనతో ఆధునిక నాగరికత ఫలాలను అందించడం తమ కర్తవ్యమని భావించారు. స్థానికులను నాగరికులుగా చేయడానికి విద్య ఒక మార్గంగా భావించారు.

ప్ర: వలస పాలిత ప్రజలకు నాగరికత నేర్పించే నెపంతో ఐరోపా పాలక దేశాలు వారి పట్ల అనాగరికంగా ప్రవర్తించాయి. వ్యాఖ్యానించండి.

(లేదా)

1992లో అప్పటి ప్రధాని పి.వి. నరసింహారావు నేతృత్వంలో ప్రవేశపెట్టిన సరళీకృత ఆర్థిక విధానాల కారణంగా భారతదేశంలోకి విదేశీ సరకులు రావడంతో భారతీయ పారిశ్రామికవేత్తలకు ప్రపంచ ఉత్పత్తిదారులతో పోటీపడక తప్పలేదు. దీనివల్ల విదేశీ సంస్థలు భారత దేశంలో పరిశ్రమలు నెలకొల్పాయి. వ్యాపారాలు మొదలుపెట్టాయి.

ప్రశ్న: భారతదేశ సరళీకృత ఆర్థిక విధానం రెండు వైపులా పదునైన కత్తి లాంటిది. వ్యాఖ్యానించండి.

**12.** పొరుగుదేశాలతో శాంతి సంబంధాలు నెలకొల్పడానికి మనదేశం చేపట్టాల్సిన చర్యలను సూచించండి.

**(లేదా)**

ప్ర: చట్టాలు పాతబడిపోయాయి. ప్రస్తుత కాలానికి సరిపడేలా లేవు. ఏయే చట్టాలను మార్చాలని మీరు అభిప్రాయపడుతున్నారు?

**13.** కిందివాటిని ప్రపంచ పటంలో గుర్తించండి.

(a) 1. తైవాన్‌కు అతి సమీపంలోని దీవుల సముదాయం

2. ఆఫ్రికా ఖండంలో దక్షిణాన ఉన్న దేశం

3 జర్మనీ రాజధాని

4. టర్కీకి ఉత్తరాన ఉన్న సముద్రం

జ:




(a) 1. తైవాన్‌కు అతి సమీపంలోని దీవుల సముదాయం – ఫిలిప్పీన్స్

2. ఆఫ్రికా ఖండంలో దక్షిణాన ఉన్న దేశం – దక్షిణాఫ్రికా

3 జర్మనీ రాజధాని – బెర్లిన్

4. టర్కీకి ఉత్తరాన ఉన్న సముద్రం – నల్లసముద్రం

www.eenadupratibha.net

(లేదా)

కిందివాటిని ప్రపంచ పటంలో గుర్తించండి.

(b) 1. వర్సయిల్స్ సంధితో కుంగిపోయిన దేశం

2. ప్రపంచానికి పశ్చిమ వైపున ఉన్న అగ్రరాజ్యం

3. భారత సరిహద్దులో ఉండి, హిమాలయ ఒడిలోనున్న రాజ్యం

4. ఆస్ట్రేలియాకు ఆగ్నేయంగా ఉన్న దీవి

జ:




(b) 1. వర్సయిల్స్ సంధితో కుంగిపోయిన దేశం – జర్మనీ

2. ప్రపంచానికి పశ్చిమ వైపున ఉన్న అగ్రరాజ్యం – అమెరికా సంయుక్త రాష్ట్రాలు

3. భారత సరిహద్దులో ఉండి, హిమాలయ ఒడిలోనున్న రాజ్యం – నేపాల్

4. ఆస్ట్రేలియాకు ఆగ్నేయంగా ఉన్న దీవి – న్యూజిలాండ్

సమయం: 30 నిమిషాలు | పార్టు – B | మొత్తం మార్కులు: 10

## సెక్షన్ – IV

**సూచన:** సరైన జవాబును ఎన్నుకుని వాటికి ఎదురుగా ఉన్న బ్రాకెట్‌లో **A, B, C, D** లలో ఒకదాన్ని రాయండి.

$20 \times \frac{1}{2} = 10$

**14.** కిందివాటిలో ఐక్యరాజ్య సమితి లక్ష్యం కానిది- ( )

A) శాంతిని నెలకొల్పడం

B) మానవ హక్కులను కాపాడటం

C) రెండు కూటములను సమన్వయపరచడం

D) సామాజిక ప్రగతిని ప్రోత్సహించడం

**15.** 1871లో ఆల్సెస్ లోరెన్ ప్రాంతాలను ఫ్రాన్స్ నుంచి స్వాధీనం చేసుకున్న దేశం- ( )

A) బ్రిటన్ B) ఇటలీ C) రష్యా D) జర్మనీ

**16.** కిందివాటిలో సరైంది గుర్తించండి. ( )

1) బోల్షివిక్‌ల నాయకుడు – లెనిన్

2) జర్మనీలోని రహస్య పోలీసు బృందం – గెస్టాపో ( )

A) 1, 2 సరైనవి A) 1, 2 సరైనవి కావు

C) 1 సరైంది D) 2 సరైంది

**17.** తీవ్ర ఆర్థికమాంద్యం వల్ల సంభవించే ఫలితం ( )

A) పేదరికం ఎక్కువగా ఉంటుంది

B) ధరలు తగ్గిపోతాయి

C) నిరుద్యోగుల సంఖ్య ఎక్కువగా ఉంటుంది

D) అన్నీ

**18.** కిందివాటిని జతపరచండి. ( )

1) సన్ యెట్ సెన్ ( ) ఎ) పర్యావరణవాది

2) హోచిమిన్ ( ) బి) ఆధునిక చైనా నిర్మాత

3) కెనో సారో వివా ( ) సి) లాంగ్ మార్చ్

4) మావో జెడాంగ్ ( ) డి) వియత్నాం

A) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి B) 1-బి, 2-డి, 3-ఎ, 4-సి

C) 1-డి, 2-సి, 3-బి, 4-ఎ D) 1-బి, 2-సి, 3-ఎ, 4-డి

**19.** ఏజెంట్ ఆరెంజ్ అనేది... ( )

A) ఆకులు రాలిపోయేలా చేసి మొక్కలను చంపే విషం

B) దీన్ని పిచికారీ చేసిన ప్రాంతాల్లో పిల్లల్లో అవయవ లోపాలు అధికం

C) ఆరెంజ్ తోట

D) ఆకులు రాలిపోయేలా చేసి మొక్కలను చంపే విషం, దీన్ని పిచికారీ చేసిన ప్రాంతాల్లో పిల్లల్లో అవయవ లోపాలు అధికం.

www.eenadupratibha.net

| కాలపట్టిక | |
|---|---|
| 'ప్రత్యక్ష కార్యాచరణ దినం'గా ప్రకటన | 16 ఆగస్టు, 1946 |
| మౌంట్ బాటెన్ రాక | ఫిబ్రవరి 1947 |
| పాకిస్థాన్‌కు అధికార బదిలీ చేస్తామన్న తేది | 14 ఆగస్టు, 1947 |
| భారతదేశానికి అధికార బదిలీ చేస్తామన్న తేది | 15 ఆగస్టు, 1947 |

పై పట్టికను గమనించి 20, 21, 22, 23 ప్రశ్నలకు జవాబులను రాయండి.

**20.** 1946, ఆగస్టు 16ను 'ప్రత్యక్ష కార్యాచరణ దినం'గా ప్రకటించినదెవరు? ( )

A) కాంగ్రెస్ పార్టీ B) ముస్లిం లీగ్ C) బ్రిటిష్ ప్రభుత్వం D) ఏదీకాదు

**21.** కిందివాటిలో సరైంది గుర్తించండి. ( )

1. వావెల్ స్థానంలో వైస్రాయ్‌గా మౌంట్ బాటెన్ వచ్చాడు.

2. మౌంట్ బాటెన్ స్థానంలో వైస్రాయ్‌గా వావెల్ వచ్చాడు.

3. చర్చలు సఫలం కాకపోతే స్వాతంత్ర్యాన్ని ఇస్తామని, దాంతోపాటు దేశాన్ని కూడా విభజిస్తామని మౌంట్ బాటెన్ ప్రకటించాడు.

A) 1, 3 సరైనవి B) 1, 2 సరైనవి C) 1, 2, 3 సరైనవి D) ఏదీకాదు

**22.** కొత్త దేశమైన పాకిస్థాన్‌లో ఏ ప్రాంతాలున్నాయి? ( )

A) పంజాబులో కొంత భాగం B) ఎన్‌డబ్ల్యూఎఫ్‌పీ, సింధ్

C) బలుచిస్థాన్, తూర్పు బెంగాల్ D) అన్నీ

**23.** భారత దేశానికి, పాకిస్థాన్‌కు అధికార బదిలీ చేసేది ( )

A) కాంగ్రెస్ పార్టీ B) బ్రిటిషర్లు

C) ముస్లింలీగ్ D) కాంగ్రెస్ పార్టీ, ముస్లింలీగ్

**24.** అమెరికాలోని ప్రభుత్వం ఏ రకమైంది? ( )

A) రాచరిక వ్యవస్థ B) అధ్యక్ష వ్యవస్థ

C) పార్లమెంటరీ వ్యవస్థ D) బహుస్వామ్య వ్యవస్థ

**25.** 'లౌకిక', 'సామ్యవాదం' అనే పదాలు రాజ్యాంగ ప్రవేశికకు ఎప్పుడు చేర్చారు? ( )

A) 1970 B) 1972 C) 1974 D) 1976

**26.** కింది వాక్యాల్లో సరైనవి-

1. భారత రాజ్యాంగం భారత పౌరులకు ఏకపౌరసత్వం కల్పించింది.

2. భారత సమాఖ్యలో ద్వంద్వ రాజ్యతంత్రాలు ఉన్నప్పటికీ ద్వంద్వ న్యాయవ్యవస్థలు లేవు.

3. భారత రాజ్యాంగాన్ని సవరించడానికి అవకాశం లేదు.

A) 1 మాత్రమే సత్యం B) 2 మాత్రమే సత్యం

C) 1, 2, 3 సత్యం D) 1, 2 సత్యం

**27.** 'గరీబీ హటావో' అనే నినాదం ఇచ్చినవారు ( )

A) జవహర్ లాల్ నెహ్రూ B) లాల్ బహదూర్‌శాస్త్రి

C) ఇందిరా గాంధీ D) రాజీవ్ గాంధీ



www.eenadupratibha.net

**28.** ఏ దేశంలోని మహిళలకు 1971 వరకు ఓటు హక్కు లభించలేదు? ( )

A) స్విట్జర్లాండ్ B) బ్రిటన్ C) అమెరికా D) భారతదేశం

**29.** హిందీ వ్యతిరేక ఉద్యమం ప్రారంభమైన రాష్ట్రం- ( )

A) ఆంధ్రప్రదేశ్ B) కర్ణాటక C) తమిళనాడు D) కేరళ

**30.** అత్యవసర పరిస్థితిలో ప్రజల కోపానికి గురైన కార్యక్రమాలు ( )

A) ఏ కారణం లేకుండా అరెస్టు చేయడం

B) మురికివాడల తొలగింపు

C) కుటుంబ నియంత్రణ ఆపరేషన్‌లు

D) అన్నీ

**31.** భారతదేశంలో టెలికాం విప్లవాన్ని ఎవరు ఆరంభించారు? ( )

A) ఇందిరా గాంధీ B) రాజీవ్ గాంధీ

C) పి.వి. నరసింహారావు D) వి.పి. సింగ్

**32.** ఏ కేంద్రం నుంచి ఉపగ్రహ ప్రయోగాలు జరుగుతాయి? ( )

A) నెల్లూరు B) సూళ్లూరుపేట C) శ్రీహరికోట D) తడ

**33.** 1992లో పి.వి. నరసింహారావు ప్రభుత్వం చేసిన రాజ్యాంగ సవరణలు ( )

A) 73, 74 B) 74, 75 C) 75, 76 D) 76, 77

## పార్టు – B

### జవాబులు

14-C; 15;-D; 16-A; 17-D; 18-B; 19-D; 20-B; 21-A; 22-D; 23-B; 24-B; 25-A; 26-D; 27-C; 28-A; 29-C; 30-D; 31-B; 32-C; 33-A.

**రచయిత: బొమ్మిడి నారాయణ రావు**